www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 20 నవంబర్ 2025
5
అన్నమయ్య

సమస్యల పరిష్కారమే ధ్యేయం : 'మండిపల్లి'

సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీనిచ్చారు. పలువురు అధికారులు నాయకులు దుశ్శాలువా, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రిని సన్మానించారు.

మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు, హాజరైన రైతులు

మహిళా రైతు సమస్యను వింటున్న సిఎం

'సీమ'కు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

- రైతులు ఆంట్రప్రెన్యూర్స్‌గా తయారు కావాలి
- సర్వరాయసాగర్‌ను పూర్తి చేస్తాం
- వైసిపి విధ్వంసక, అరాచక పాలనకు టిడిపితో చెక్
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

సిఎం చంద్రబాబుకు గొర్రెపిల్లను అందిస్తున్న యువ రైతు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఈ ఏడాదిలోనే సర్వరాయసాగర్ రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం చిన్నదాసరిపల్లిలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, గ్రోమోర్ ఎరువుల దుకాణ పరిశీలన, పంటల పరిశీలన, కార్యకర్తల సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాతపద్ధతుల ద్వారా వ్యవసాయ చేయడం తగదన్నారు. నీటి భద్రతను కలిగి ఉండడం, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, వ్యవసాయాధారిత పరిశ్రమలు, ఆధునిక టెక్నాలజీ వంటి పంచ సూత్రాల ఆధారంగా ముందుకెళ్తేనే లబ్ధి చేకూరుతుందని చెప్పారు. జిల్లాలో నీటి కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీమలో గతేడాది తొమ్మిది మీటర్లలో నీళ్లు ఉన్నాయని, ఈ ఏడాది ఏడు మీటర్లకు చేరుకున్నాయని, నంద్యాలలో నాలుగు మీటర్లలోనే ఉన్నాయని తెలిపారు. వర్షపు సీజన్‌లో ఎనిమిది మీటర్లలో ఉండగా, ప్రస్తుతం మూడు మీటర్లలో ఉన్నాయని, మధ్యలోని ఐదు మీటర్ల లోతు నీటిని మాత్రమే వినియోగించుకోవాలని తెలిపారు. శాస్త్రీయత ఆధారంగా ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయాలన్నారు. రాష్ట్రంలో గాలి నాణ్యత, తెగులు ప్రయాణం, పంటలపై ప్రభావం, ఏమేరకు ఉందనే అంశంపై 42 పారా మీటర్ల ద్వారా పరిశీలిస్తున్నామని తెలిపారు. డిసైట్ యాప్, డి-కృషి యాప్‌ల ద్వారా నాణ్యతను విశ్లేషిస్తున్నామని చెప్పారు. రాయలసీమ హార్టీ, గ్రీన్‌ఎనర్జీ హబ్‌గా మారుతోందన్నారు. రాయలసీమలోని 18 రకాల పండ్లను ప్రపంచానికి తినిపిస్తానని తెలిపారు. రూ.13 వేల కోట్లతో రాయలసీమకు ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. టేబుల్ వెరైటీ, ప్రాసెసింగ్ వెరైటీలు ఇస్తామని చెప్పారు. ప్రీ హార్వెస్టింగ్, కోల్డ్‌చైన్ లింక్ ద్వారా మార్కెట్‌ను విశ్లేషణ చేసే మెకానిజాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఢిల్లీ, బోపాల్ వంటి ప్రాంతాలకు తరలించడానికి లాజిస్టిక్ వర్కవుట్ చేస్తామని తెలిపారు. రైతులు ఆంట్రప్రెన్యూర్స్‌గా తయారు కావాలన్నారు. రాష్ట్రంలో పాలు, మాంసం ఉత్పత్తులకు అధిక ఆదాయం లభిస్తోందన్నారు. హార్టీ, ఆక్వా, అగ్రికల్చర్ వరుస క్రమంలో ఉన్నాయని తెలిపారు. ఉల్లి, మామిడి, పొగాకు, కోకో పంటలకు సబ్సిడీ ఇచ్చామన్నారు. రైతు బజార్ల సంఖ్యను పెంచుతామని తెలిపారు. రాష్ట్రంలోని 175 ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తామన్నారు. రాయలసీమకు డ్రోన్‌సిటీ వస్తోందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, పుట్టపర్తికి స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్‌ఎనర్జీ, కొప్పర్తి పారిశ్రామిక వాడలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని రహదారులను ఉత్తమ రహదారులుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. వైసిపి విధ్వంసక, అరాచకపాలన రాకూడదంటే టిడిపిని ఆదరించాలని చెప్పారు. మీరు కొంచెంచే యూతనిస్తే ఆకాశమే హద్దుగా చేస్తానని హామీనిచ్చారు. రాష్ట్ర పునఃనిర్మాణానికే టిడిపి, బిజెపి, జనసేన పొత్తు పెట్టుకున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 1,94,042 మంది రైతులకు రూ.141.37 కోట్లు అన్నదాత సుఖీభవ లబ్ధి చేకూరిందన్నారు. సర్వరాయసాగర్ ఫీల్డ్‌చానళ్లకు రూ.35 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమలాపురం నగర పంచాయతీని పంచాయతీగా మార్చాలని కోరారు. జిల్లాలోని హౌజ్‌హౌస్‌ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కలెక్టర్ సి.శ్రీధర్, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు, వ్యవసాయశాఖ జెడి చంద్రానాయక్, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు కిసాన్ మెగా చెక్కును అందజేస్తున్న ముఖ్యమంత్రి

రైతులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

మంత్రి సమక్షంలో తెలుగుతమ్ముళ్ల బాహాబాహీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అంగళ్లులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి సమక్షంలోనే తెలుగుదేశం పార్టీ నాయకులు బాహాబాహీకి దిగారు. తంబళ్లపల్లి టిడిపి పరిశీలకులు సీడ్ మల్లికార్జున నాయుడును సభా వేదిక నుండి కిందకు దింపాలని తెలుగు తమ్ముళ్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం రసాభాసగా మారింది. మంత్రి జోక్యం చేసుకుని వారిస్తున్నా తెలుగు తమ్ముళ్లు పట్టువదల్లేదు. మంత్రి మల్లికార్జున నాయుడుని స్టేజీ నుంచి కిందకు దింపేయడంతో తెలుగుదేశం నాయకులు శాంతించారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు చేపట్టిన ప్రతిసారీ ఇదేతంతు జరగడంతో కార్యకర్తలపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలని సూచించారు. స్టేజీపై నుండి తనను దించి వేయడంతో అవమానంగా భావించిన సీడ్ మల్లికార్జున నాయుడు స్పృహ తప్పి పడిపోయాడు. ఆయనను తెలుగుదేశం నాయకులు హుటాహుటిన మదనపల్లెలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

గొడవపడుతున్న తెలుగుతముళ్లు

పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ఉద్యోగులు, కార్మికులు పోరాటాలకు సిద్ధంగా కావాలని వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం వైసిపి జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌టియుసి ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లప్ప మాట్లాడుతూ యూనియన్ బలో పేతా నికి కార్మికులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు జిల్లాలో మండల, నియోజకవర్గ కమిటీల నియామకం సకాలంలో పూర్తి చేయాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదన్నారు. పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికై కార్మికులను పోరాటానికి సిద్ధం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో కార్మికుల తరఫున నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని యూనియన్ నేతలు గుర్తించాలన్నారు. నేతలతో సమిష్టి నిర్ణయంతో భవిష్యత్తు కార్యచరణను నిర్దేశించుకోవాలంటూ కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షులు చెన్నమ్మ, జిల్లా అధ్యక్షులు సాహితి, పీలేరు, రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల అధ్యక్షులు షబ్బీర్, అశోక్, భక్తుడు, సతీష్‌రెడ్డి, నాగేంద్ర, నాయకులు చిన్న, దీపు, అనిల్, శశి, చింటూ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని మదనపల్లి రూరల్ సర్కిల్ సిఐ ఎం.రవినాయక్ తెలిపారు. బుధవారం ఉదయం రూరల్ సర్కిల్ సిఐగా మదనపల్లె సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సిఐ సత్యనారాయణ అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లారు. తిరుపతి శ్రీసిటీలో పనిచేస్తున్న ఎం.రవినాయక్ డిఐజి కోయప్రవీణ్ ఆదేశాలతో మదనపల్లికు బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. సిఐ మాట్లాడుతూ నేరాలను నియంత్రిస్తామని, కురబలకోట, నిమ్మనపల్లి, రామసముద్రం మండలాలలో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. ప్రజలు పోలీసులతో సత్సంబంధాలు కలిగి నేరాల నియంత్రణకు సహకరించాలని కోరారు.

రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-పీలేరు

రెవెన్యూ శాఖలోని రిటైర్డ్ ఉద్యోగుల 7వ ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఎస్ఎస్ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. బుధవారం విఆర్‌ఒల స్థాయి నుంచి డిప్యూటీ కలెక్టర్ల వరకు వివిధ శ్రేణుల పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రిటైర్డ్ ఉద్యోగులు తమ ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలు, సవాళ్లు, ప్రజాసేవలో ఎదురైన మధుర సంఘటనలు పంచుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ సరస్వతమ్మ, విశ్రాంత తహశీల్దార్లు కె.ఆర్.రమేష్, వి.ప్రభాకర్ నాయుడు. సి.ఆర్.శేషయ్య, టి.బసవయ్య, కె.వెంకటేష్, సీనియర్ సహాయకుడు ప్రభాకరన్ పాల్గొన్నారు.

మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సంజీవ్

ప్రజాశక్తి-రాజంపేట : మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాజంపేట మండలానికి చెందిన లింగం సంజీవ్ రెండవ మారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లింగం సంజీవ్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన మదనపల్లెలో ఎస్ఐజెసిఎం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర మాల మహానాడు మహాసభలలో రాష్ట్ర అధ్యక్షులు యామల సుదర్శన్ తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుని ప్రకటించినట్లు తెలిపారు. మాల మహానాడు సిద్ధాంతాలను అనుసరించి మాలల అభ్యున్నతికి కృషి చేస్తానని, తనపై విశ్వాసంతో రెండవ మారు తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న యామల సుదర్శన్ మరియు తనకు సహకరించిన మాల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.వెయ్యి కోట్లతో రోడ్ల అభివృద్ధి

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రూ.వెయ్యి కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషాతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్న కారణంగా అధ్వానంగా ఉన్న రోడ్లను అభివృద్ధి చేయడం కష్టమవుతోందని పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా రహదారులను అభివృద్ధి చేసి, గుంతలు లేని రోడ్లుగా మార్చుతామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో సిజెజె సమ్మిట్ కార్యక్రమాన్ని నిర్వహించి రూ.13 లక్షల కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించామని తెలిపారు. ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి వల్ల పెట్టుబడిదారులు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. రాష్ట్రంలో పలు జాతీయ రహదారులను ఆరు లైన్లు, నాలుగు లైన్లుగా మార్చి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, అభివృద్ధి కూడా వేగవంతంగా జరుగుతుందన్నారు. వైసిపి పాపాల వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని ఆగ్రహించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా విన్నపం మేరకు సిటిఎం రోడ్డు, రామసముద్రం, నిమ్మనపల్లి మండలాలకు డబుల్ రోడ్లు, అనంతపురం రహదారి నుండి బెంగళూరు రోడ్డుకు కలుపుతూ బైపాస్ నిర్మించేలా అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్‌ఖాన్, మదనపల్లి బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు షంషీర్, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, రాటకొండ మధుబాబు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ నాదెళ్ల శివ పాల్గొన్నారు.

ఎపిజిబి సేవలు మరింత విస్తృతం

- చైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎపిజిబి చైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-రాజంపేట

వినియోగదారుడికి చేరువుగా ఎపిజిబి సేవలు మరింత విస్తృతం చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఎపిజిబి స్థాపించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం రాజంపేట ఎపిజిబి శాఖలో 20 మందికి గృహ రుణాలతో పాటు 4 వాహనాలు పంపిణీ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సభా భవనంలో రాజంపేట రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్ స్వార్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని శాఖల బ్రాంచి మేనేజర్లు, ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రమోద్ కుమార్‌రెడ్డి, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్ భావన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో సైతం వినియోగదారుడికి విస్తృత సేవలు అందించే ఏకైక బ్యాంకు ఎపిజిబి అని తెలిపారు. ఇది దేశంలోనే రెండవ అతిపెద్ద బ్యాంకు అని, నెట్‌వర్క్ పరంగా రాష్ట్రంలో రెండవ అతిపెద్ద బ్యాంకు అని తెలిపారు. రాష్ట్రంలో 1.25 కోట్ల వినియోగదారులను కలిగి సేవలందిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందించే లక్ష్యంగా స్థాపించామన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలతోపాటు చిరు వ్యాపారులకు వెన్నుదన్నుగా నిలబడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో 300 నుంచి 350 శాఖలను ఏర్పాటు చేసి 5 లక్షల వినియోగదారులే లక్ష్యంగా రాష్ట్రంలోనే అతిపెద్ద బ్యాంకుగా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. దశాబ్ద కాలంగా బ్యాంకులోని అన్ క్లెయిమ్డ్ ఖాతాలు అధిక సంఖ్యలో ఉన్నాయని, దేశ ఆర్థిక పురోభివృద్ధికి ఇది ఆటంకం కావడం వలన అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లను పరిష్కరించేందుకు మీ డబ్బు మీ హక్కు అనే పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఈ పథకం ద్వారా అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లను పరిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ఎపిజిబి సామాజిక సేవా కార్యక్రమాల్లో సైతం ముందుంటుందని తెలిపారు. బ్యాంకు ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యం కోసం క్రీడా పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ఎపిజిబి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి, సౌర దీపాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎపిజిబి నాబార్డ్ డిడిఎం విజయ్ విహారి, జనరల్ మేనేజర్ బిధుభూషణ్ లంక, అన్ని శాఖల బ్రాంచి మేనేజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

చెరువు పరిరక్షణకు చర్యలు చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మాట్లాడుతున్న శ్రీనివాసులు

కోమటివాని చెరువు పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోమటివానిచెరువు ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మదనపల్లి తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ఆక్రమణపై 2019 మే 22వ తేదీన చెరువు భూమిని ఆక్రమణలకు యత్నించినప్పుడు సిపిఎం అడ్డుకోవడంతోపాటు, పట్టణంలో ఉన్న ప్రముఖులను, ప్రజాసంఘాలను, రాజకీయ పార్టీ నాయకులు కలుపుకొని అక్రమ నిర్మాణాలను తొలగించడం కోసం చేసిన కృషిని గుర్తు చేశారు. బండమీద కమ్మపల్లి రెవిన్యూ గ్రామం, సర్వేనెంబర్ 280లో 43 ఎకరాలకు పైగా ఉన్న కోమటివాని చెరువు భూమిలో దాదాపు సగం భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించామని వివరించారు. ఈ ఆక్రమణలకు గురైన భూమిని కాపాడటం కోసం రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధికారులు కోమటివాని చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, వాకింగ్ ఫుట్ పాత్, గార్డెనింగ్ అభివృద్ధి చేసి బోట్ క్లబ్ ఏర్పాటు చేయాలని కోరారు. కోమటివాని చెరువు పరిరక్షణ కోసం ప్రజలు, ప్రజాసంఘాలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

వైద్య కళాశాలల ప్రయివేటీకరణ అన్యాయం : 'ఆకేపాటి'

ప్రజాశక్తి-రాజంపేట

మాట్లాడుతున్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

వైద్య కళాశాలలో ప్రయివేటీకరణ అన్యాయమని వైసిపి జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి అన్నారు. వైసిపి పంచాయతీరాజ్ వింగ్ జిల్లా అధ్యక్షులు నాగచంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఓ ప్రయివేటు కల్యాణమండపంలో వైద్య కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగారని, పిపిపి పేరుతో వైద్య కళాశాలలను ప్రయివేటుపరం చేసి పేదలకు ఉచిత వైద్యాన్ని దూరం చేస్తున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని, కూటమి అధికారంలోకి రాగానే పేదలకు ఉచిత వైద్యంతో పాటు పేద విద్యార్థులకు వైద్య విద్యను అందనంత ఎత్తుకు తీసుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ఆదిలోనే అడ్డుకోకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో సైతం ప్రయివేటుపరం చేస్తారని అన్నారు. ప్రజల తరఫున పోరాటానికి వైసిపి సిద్ధంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు సనిసెట్టి నవీన్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి దండు గోపి, నియోజకవర్గ అధ్యక్షులు దాసరి పెంచలయ్య, మిరియాల సురేఖ పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపిడిఒల అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



ఎంపికైన డిప్యూటీ ఎంపిడిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

పట్టణంలోని ఎంపిడిఒ సభా భవనంలో బుధవారం డిప్యూటీ ఎంపిడిఒల సమావేశం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా రాయచోటి డిప్యూటీ ఎంపిడిఒ సురేష్ బాబు, జనరల్ సెక్రటరీగా ఓబులవారిపల్లి డిప్యూటీ ఎంపిడిఒ రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారిగా మదనపల్లి డిప్యూటీ ఎంపిడిఒ భారతి, ఉపాధ్యక్షుడిగా రాజంపేట డిప్యూటీ ఎంపిడిఒ అష్రఫ్‌అలీతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ డిప్యూటీ ఎంపిడిఒల అడ్‌హాక్ ప్రమోషన్లతో పాటు పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో జిల్లాలోని 30 మండలాల డిప్యూటీ ఎంపిడిఒలు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-గాలివీడు

అన్నదాత సుఖీభవ పథకంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల జీవితాల్లో వెలుగులు నింపారని, రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలను వివరించారు. వైసిపి పాలనలో రైతు సంక్షేమం పేరుతో చేసిన హామీలు అన్నీ మోసపూరిత మైనవని పేర్కొన్నారు. రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20వేలు పెట్టుబడి సాయం అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని అన్నారు. పిఎం కిసాన్ యోజన నుంచి రూ.2వేలు, అన్నదాత సుఖీభవ నుంచి రూ.5వేలు కలిపి మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఆగస్టు 3 నుంచి 20 వరకు వచ్చిన ఫిర్యాదు లను పరిశీలించి, 36,722 మంది కొత్త రైతులను అర్హులుగా గుర్తించామని చెప్పారు. ఇకపైన, ఎన్‌పిసిఐ మ్యాపింగ్ సమస్యలు ఉన్న వారిని విడివిడిగా పెట్టకుండా పునఃచర్య చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘాల నాయకులు, ఎల్కెరెడ్డిపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున మాజీ సర్పంచులు బిక మహమ్మద్ రియాజ్, ఫరీద్ భాషా, మండపాటి రవీంద్రబాబు మాజీ ఎంపిటిసి సభ్యులు రెడ్డి ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ పార్థసారథిరెడ్డి, కుమార్‌రెడ్డి, శివారెడ్డి గాలివీడు సొసైటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి, రైతులు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** నియోజకవర్గంలోని రైతులకు అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ పథకం కింద 16.50 కోట్లు రైతుల ఖాతాలో జమవుతుందని డిసిఎంఎస్ చైర్మన్ వై.జయప్రకాష్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం సమావేశ మందిరంలో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 24,622 మంది రైతుల ఖాతాలలో ఈ నగదు జమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎడిఎవో మనీ, ఎంపిడిఒ నాగిరెడ్డి, ఎఒలు సందీప్, మల్లిక, కూటమి నాయకులు జయప్రకాశ్ వర్మ నీలకంఠయ్య, గడికోట సుబ్బరాయుడు, మౌలా, ఎంపిటిసి మల్లికార్జున పాల్గొన్నారు. **రాజంపేట :** కూటమి ప్రభుత్వం అన్నదాతలకు మద్దతుగా నిలబడుతుందని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్ భావన పేర్కొన్నారు. బుధవారం ఎన్‌ఎస్ కల్యాణమండపంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ యోజన పథకాలను వారు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికలో సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్నకు ఎంత చేసినా తక్కువేనన్న సదుద్దేశంతో ప్రభుత్వం ప్రతి రైతన్నకు ఏడాదికి రూ 20వేలు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్ రాజు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. **మదనపల్లి అర్బన్ :** అన్నదాత సుఖీభవ పథకంతో రైతుల్లో కూటమి ప్రభుత్వం ఆనందం నింపిందని పిఎం కిసాన్ రెండవ విడత నిధుల విడుదల సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. పట్టణంలోని సిఎస్ఐ,జెడిఎంఇ ఫంక్షన్ హాల్‌లో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధుల చెక్కును మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగదీశ్ తో కలిసి రైతులకు అందజేశారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్, నవీన్ చౌదరి, ఎస్.ఎం.రఫీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** అన్నదాత సుఖీభవ రెండో విడతలో రూ.5వేలు, పిఎం కిసాన్ 21వ విడతలో రూ.2వేలు మొత్తం రూ.7వేలు రైతు ఖాతాల్లో జమ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మంజుల తెలి పారు. మండలంలోని 5479 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.2.74 కోట్లను, పిఎం కిసాన్ పథకం ద్వారా 4450 మంది రైతులు రూ.89లక్షలను లబ్ది పొందుతున్నారన్నారు. మొత్తంగా 5479మంది రైతుల కు రూ.3.63 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వారి ఖాతాలోకి జమ చేసిందన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

మదనపల్లె : ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సమాజాన్ని ముందుకు నడిపించడంలో మహిళల పాత్ర కీలకమని పోర్డు సంస్థ డైరెక్టర్ జల్లా లళితమ్మ పేర్కొన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని ప్రధాన శాఖ గ్రంథాలయం నందు బుధవారం గ్రంథాలయ అధికారి ఆర్.వసంతకుమారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమానికి పోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జి.రాధిక, ట్రాఫిక్ ఎస్ఐ శివ కామిని, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ కోటిరెడ్డి, కవయిత్రి హేమలత, బూన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, వివేకానంద ఆశయం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుంపు భానుప్రకాష్, మహిళా న్యాయవాది రమా, పోర్డ్ సభ్యురాలు సుభాషిణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ సమాజంలో యువతులు, మహిళలు విపత్కర పరిస్థితులు ఎదురైనా విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. అది సాధ్యం కావాలంటే యువతులు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. గ్రంథాలయాలలో మహిళల హక్కులు, వారి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలపై అనేక పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభసూచకమని, ఇటీవల భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే ప్రపంచ కప్ కైవసం చేసుకుని దేశ కీర్తిప్రతిష్ఠలను పెంచడం గర్వకారమని గుర్తు చేశారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధిక మాట్లా డుతూ నిత్యజీవితంలో ప్రశాంతంగా ఆలోచించినప్పుడే ఏదైనా సాధించ వచ్చునని, ముఖ్యంగా యువతులు, మహిళలు ఒత్తిడికి లోనుకాకుండా తాము ఎంచుకున్న లక్ష్యాలు వైపు పయనించాలని సూచించారు. మహిళా దినోత్సవం వంటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారిని అతిథులు అభినందించారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన బూన్ హైస్కూల్, బాపూజీ పాఠశాలల విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమ తులను అందించారు. కార్యక్రమంలో భారతి జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు వివేకానంద ఫౌండేషన్ మహిళా సభ్యులు జయమ్మ పాల్గొన్నారు. **కలికిరి :**పుస్తకాలు చదవడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు విజ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవచ్చునని డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంజలీదేవి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం మహిళా దినోత్సవాన్ని మహిళా డిగ్రీ కళాశాల కలికిరిలో గ్రంథా లయ అధికారి విజయ్‌కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంజలిదేవి విశిష్ట అతిథులు డాక్టర్ ఎస్ గులాబ్ జాన్ హాజరయ్యారు. కార్యక్రమానికి ఉపాధ్యాయులు, డాక్టర్ ఉదయ, డాక్టర్ కీర్తి, టి.మాధవి, జి.మాధవి, స్వర్ణలత, హాజీర, శైలజ. లిఖిత, హాజరయ్యారు. **తంబళ్లపల్లి:** శ్రీ సాయి విద్యామందిర్ లో విద్యార్థుల ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో శ్రీసాయి విద్యామనిర్, సాజిదా, ఉపాధ్యాయులు, గ్రంథాలయ కార్యదర్శి జిలానిబాష, విద్యార్థులు పాల్గొన్నారు. **కలకడ:** మహిళా దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.వజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తెలుగు)లో ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య ఆధ్వ ర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం తెలిపారు. అనంతరం విద్యార్థులచే ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలు పొందిన వారికి గ్రంథాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమ తులను అందిస్తామని గ్రంథాలయ శాఖ అధికారి అమరనాథ తెలిపారు.

ఎస్‌టి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-రామాపురం

మండల పరిధిలోని గువ్వలచెరువు పంచాయతీ, యానాదికా లనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు తహశీల్దార్ వెంకటేసులుకు విన్నవించుకున్నారు.బుధవారం తహశీల్దార్ యానాది కాల నీని పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ గ్రామాల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవని తమకు అన్ని సదుపాయాలు కల్పించాలని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో చాలామందికి ఆధార్‌కార్డులు, రేషన్ కార్డులు లేవన్నారు. రోడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటి వరకు పక్కా గృహాలకు నోచు కోలేదన్నారు.వెంటనే ఆయన స్పందిస్తూ ఆధార్ కార్డులేని వారికి డెమ్మి సెల్ సర్టిఫికెట్ మంజూరు చేస్తానని తద్వారా ఆధార్ కార్డు పొందవచ్చుని, రేషన్ కార్డు కూడా తీసుకోవచ్చున్నారు. ఆధార్, రేషన్ కార్డు ఉన్నవారు ఇంటి స్థలాలకు ఇంటి స్థలం ఉన్నవారు పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకో వాలన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులేని వారికి కార్డులు మంజూరైన వెంటనే ఇంటి స్థలాలు, పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. యానాది కాలనీకి రోడ్లు. విద్యుత్, ఇంటి పట్టాలు తదితర అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి అన్ని విధాలగా మీకు న్యాయం చేస్తానని చెప్పారు. గువ్వల చెరువు గ్రామంలో ముస్లింలు, హిందువులు ఇళ్ల స్థలాలు లేక ఒకే ఇంట్లోనే రెండు మూడు కుటుంబాలు జీవిస్తున్నారని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రామ స్తులు కోరారు. గ్రామంలో ఇల్లు లేని స్థలాలు లేని వారు సుమారు 200 మంది పైగా ఉన్నారని, ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్నామని గ్రామ స్తులు తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ సామర్థ్‌ఖాన్, టిడిపి నాయకులు హరిప్రసాద్, అజాంబాష, దుర్గాప్రసాద్, ప్రజలు పాల్గొన్నారు.

యానాది కాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న తహశీల్దార్ వెంకటేశులు

రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న డిఆర్ఒ

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు : డిఆర్ఒ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాల యంలో డిఆర్ఒ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రెవెన్యూ శాఖ అర్జీలపై ప్రత్యే కంగా దృష్టి సారించాలని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ సేవలు పారదర్శకంగా అందించాలన్నారు. వీటిపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో నమ్మకంతో వస్తారని వారి అర్జీలను సానుకూలంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఫ్లో చార్ట్ ప్రకారం దరఖాస్తుల ప్రక్రియ గ్రామ సచివాల యాలలోని డిజిటల్ అసిస్టెంట్ల నుంచి ప్రారంభ మయ్యేలా మండలాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పిజిఆర్‌ఎస్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదే సమయంలో అర్జీదారుడికి సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో డిటి రెడ్డన్న, ఎంఆర్ఐ రాజేష్, విఆర్ఒలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రజలకు వైసిపి అన్నివేళలా అండగా ఉంటుందని తంబళ్ల పల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దతి ప్పసముద్రం మండలం, రంగసముద్రంలో కోటి సంతకాల సేకరణ,రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలు స్థానిక వైసిపి నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.ప్రజల సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చేసేవిధంగా అధికారులను ఆదేశించారు. ప్రజల మధ్యే జీవిస్తూ,వారి సమస్యలే తన బాధ్యతగా భావించడం తన కర్తవ్యమన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడం జరిగిందన్నారు.ప్రజల ఆకాంక్షలకు అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ రచ్చబండ కార్యక్ర మంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజలతో కలిసి ప్రతి ఇంటికీ చేరి సమస్యలను నమోదు చేశారు. అధికారం ఉన్న లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమి స్తామని ఆయన స్పష్టం చేశారు. మండలంలోని సుబ్బనాయునిపల్లిలో నివాస ముండే అనసూయమ్మ కుమారుడు ఉపేంద్ర బిటెక్ చదువుతూ ఆర్థిక స్తోమత లేని కారణంగా మధ్యలో నిలిపివేశాడు. ఉపేంద్ర చదువుకే ఖర్చును తాను భరి స్తానని అనసూయమ్మకు హామీ ఇచ్చి,తక్షణ సాయంగా రూ.5వేలు అందిం చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ భానుప్రసాద్

నాణ్యమైన విద్యను బోధించాలి

ప్రజాశక్తి-కలకడ

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంలో ఉపాధ్యాయులే కీలకమని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని ఎంపిడిఒ భానుప్రసాద్ తెలిపారు. మండలంలోని కలకడ కొత్తపల్లి ప్రాథమిక పాఠ శాలను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు ఉపాధ్యాయులు హాజరు పరిశీలించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉత్తమ విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని కొని యాడారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలకు రావాలని సూచిం చారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పశువైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి-కలికిరి

ఎస్‌వి వ్యవసాయ కళాశాల విద్యార్థులు మండల పరిధిలోని పడమటి కురవపల్లి గ్రామంలో పశుసంవర్ధకశాఖ వారి సహకారంతో బుధవారం పశు వైద్య ఆరోగ్య శిబిరాన్ని చేపట్టారు. నులి పురుగుల నివారణ, పేన్ల నివారణ, గైనకాలజికల్ కేసెస్ గర్భ సంబంధిత ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్, ఇతర వ్యాధులకు సంబంధించి గ్రామంలో ఉన్న 125 పశువులకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమాన్ని పశుసంవర్ధన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటముని నాయుడు, మండల పశువైద్యులు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ కీర్తి, డాక్టర్ గిరినాథ్‌రెడ్డి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఇలియాజ్, పశుధన సహాయ కురాలు మమతా, గోపాలమిత్ర అనిల్, పశు సంవర్ధక సహాయకుడు పవన్ సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ , అసోసియేట్ డీన్ రిప్రజెంటేటివ్ డాక్టర్ జ్యోతి, గ్రామ రైతులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు 'గడికోట' పరామర్శ

ప్రజాశక్తి-రామాపురం

మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డిని బుధవారం సర్పంచ్ స్వగృహానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని నల్లగు ట్టపల్లి మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డికి గుండెకు సంబంధించి సమస్య రావడంతో వైద్యుల సలహా మేరకు స్టంట్ వేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్నారు. విషయం తెలుసుకున్న మోహన్‌రెడ్డి సర్పంచ్ ఇంటికి వెళ్లి పరామ ర్శించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాని సూచించారు. ఆయన వెంట వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, రాజారెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

ప్రజాశక్తి-రాజంపేట

ఫాతిమాను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రైల్వే స్టేషన్ వద్ద గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్.ఫాతి మానస్రిన్ పరుగు పం దెంలో రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు పాఠశాల ప్రధా నోపా ధ్యాయురాలు నాగమణి తెలిపారు. కడప నగరం లోని క్రీడా పాఠశా లలో జరిగిన 100, 200, 400 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలియజేశారు. రాష్ట్రస్థాయి ఎంపిక పట్ల బుధవారం ఫాతి మాకు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయురాలు నాగమణి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. ఫాతిమా నస్రిన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి మన పాఠశాలకు, ఈ ప్రాంతానికి వన్నె తీసుకురావాలని ఆకాం క్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిఇటి జి.ప్రసాద్, ఆనందమ్మ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో ఇస్మాయిల్‌కు బంగారు పతకం

ప్రశంసా పత్రం అందుకుంటున్న ఇస్మాయిల్

ప్రజాశక్తి-వీరబల్లి

కడప జిల్లా, బద్వేల్‌లోని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళా శాలలో జరిగిన యోగివేమన అం తర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీ ల్లో బ్యాడ్మింటన్ సింగిల్స్ విభా గంలో వీరబల్లిలోని దుగ్గ నపల్లి కృష్ణారెడ్డి డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థి షేక్ ఇస్మా యిల్ బంగారు పతకాన్ని గెలుచు కున్నాడు. పత కంతో పాటు ప్రశంసాపత్రాన్ని విశ్వ విద్యాలయాల అధికారులు, నిర్వాహకుల చేత ఇస్మాయిల్ అందుకోవడం అభినందనీయమని కళాశాల డైరెక్టర్ రవిశేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి మాట్లా డుతూ విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి అత్యుత్తమ ప్రతిభ కబరచాలన్నారు.

హాకీ పోటీలకు సాయి ప్రణతి ఎంపిక

ప్రజాశక్తి-గాలివీడు : కడప జిల్లా కేంద్రంలో జరిగిన అండర్-17 హాకీ ఎంపిక పోటీ లలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రవిచంద్ర సిబిఎస్ఇ పాఠశాల 9వ తర గతి విద్యార్థిని ఆర్.సాయిప్రణతి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం షింటో, ఇమ్మానుయల్, సైజు థామస్ పేర్కొన్నారు. ప్రణతి సాధనపై పాఠశాల యాజ మాన్యం, పాఠశాల ప్రిన్సిపల్ లిజాజాయ్, పిఇటి పద్మ, ఉపాధ్యాయ వర్గం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి లోనూ ప్రణతి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-నిమ్మనపల్లె : రాష్ట్రంలోని రైతులకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమేనని టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జ్ మునిరత్నం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత నిధులను విడుదల చేసిందన్నారు. నిమ్మనపల్లిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు అండగా నిలిచేది, రైతులను ఆదుకునేది తెలుగుదేశం పార్టీ నేనని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో విస్తారంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. పంటలకు బీమా, పంట నష్టపరిహారాన్ని రైతులకు అందించడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉన్నాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మల్లికార్జున, సుధాకర్, దేవేంద్ర రెడ్డి, నరేంద్ర, శంకర పాల్గొన్నారు.

చమర్తిని సన్మానిస్తున్న పురపాలక కమిషనర్, సిబ్బంది

పట్టణాభివృద్ధికి కృషి : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట

ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పట్టణాభివృద్ధికి కృషి చేయాలని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు పురపాలక అధికారులకు సూచించారు. గురువారం కౌన్సిలర్లతో కలిసి అయన మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చమర్తిని పురపాలక కమిషనర్ శ్రీనివాసులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం స్వాగతం పలికారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, డ్రెయినేజీ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కూరగాయల మార్కెట్ సుందరీకరణ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎటువంటి కార్యక్రమాలను ఉపేక్షించే ప్రసక్తే లేదని, నిబంధనల మేర ప్రతి ఒక్కరు వ్యవహరించాలని, ట్రాఫిక్ నియంత్రణ, వ్యాపారస్తులు కూడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా మున్సిపల్ అధికారులు వ్యవహరించాలని కోరారు. మున్సిపల్ అధికారులు విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి.డాక్టర్ సి.సుధాకర్, కౌన్సిలర్లు తుపాకుల అశోక్, పసుపులేటి సుధాకర్, రాజేష్, గుణకల చిన్న, క్లస్టర్ ఇన్‌ఛార్జి కొల్లి రెడ్డయ్య, మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు, చిన్నయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

23న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

ఈనెల 23వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముక్కా రూపానందరెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆస్పత్రి జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ముక్కా రూపానందరెడ్డి ఫౌం డేషన్ సాకారంతో పట్టణంలోని హెచ్ఎంఎం ఉన్నత పాఠశాలలో నిర్వహి స్తున్నా మని, కంటి చూపు పరీక్షలు కంటి సమస్యలపై నిపుణుల సలహా ఉచిత కళ్ళ జోడు అందజేస్తారని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని కంటి చూపు సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సౌమ్యనాథస్వామి సన్నిధిలో ఎపిజిబి చైర్మన్

ప్రజాశక్తి- నందలూరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన, చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కె.ప్రమోద్ కుమార్‌రెడ్డిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో సౌమ్యనాథ సేవ ట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్న, ఎపిజిబి ఆర్ఎం సుశాంత్‌కుమార్, నందలూరు బ్రాంచ్ మేనేజర్ కల్యాణి, ఫీల్డ్ ఆఫీసర్ జాహ్నవిదర్, అన్నదాన ట్రస్ట్ సభ్యులు చక్రాల సాయినాథ్, కుమార్, శ్రీనివాసులు, శివయ్య, వరదయ్య పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- పుల్లంపేట

ఇంటర్మీడియట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఇంటర్మీడియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అవ్వారు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రంజిత్‌బాషాకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.దీనిపై ఆయన స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సుధాకర్,గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరాజు, సెక్రెటరీ మల్లికార్జున రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ రాంబాబు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి- కలకడ

మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులపై శ్రద్ధ వహించాలని ఎంపిడిఒ భాను ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో మురికి నీటి కాలువలు అపరిశుభ్రంగా ఉండడంతో గుర్తించిన ఎంపిడిఒ పంచాయతీ సిబ్బందిచే కాలువలను శుభ్రం చేయించినట్లు తెలిపారు. వర్షాకాల ప్రభావం వల్ల మురికినీటి కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికినీరు నిలువ ఉండటం వల్ల అందులో దోమలు చేరి విషజ్వరాలు ప్రబలే అవకాశముందన్నారు. మురుగు కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మీ చుట్టుపక్కల ఉన్న మీ ఇంటి పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం మండల కేంద్రమైన కలకడ చెత్తతో సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రం వద్ద వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పూల మొక్కలు ఉండడం గుర్తించి చెత్తతో సంపద తయారుచేయ కేంద్రం మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో ఈ కేంద్రాలను ఇలాగా ఉంచుకోవడానికి అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, బిల్ కలెక్టర్ హరికుమార్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పిఎం కిసాన్ నిధులను సద్వినియోగం చేసుకోవాలి

-కెవికె ఇన్‌ఛార్జి కో-ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీప్రసన్న

ప్రజాశక్తి-కలికిరి

పిఎం కిసాన్ నిధులను రైతుల సద్వినియోగం చేసుకోవాలని కెవికె ఇన్‌ఛార్జి కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి అన్నారు. ప్రధానమంత్రి కిసాన్ ప్రత్యక్ష ప్రసారం బుధవారం కెవికె కలికిరిలో డాక్టర్ కె.మంజుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి కిసాన్ 21వ విడత ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా ప్రసన్న లక్ష్మి వివిధ పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతుల్ని వివరించారు. పశు వైద్య సంచాలకులు డాక్టర్ కె.వి.నాయుడు పశు వుల్లో వివిధ వ్యాధులైన పొదుగు వాపు, ముద్ద చర్మవ్యాధి, ఈగలు, పిడుదల నివారణ చర్యలు, శాస్త్రీయ పశుపోషణ పద్ధతులు వివరించారు. స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ వివిధ ఉద్యాన పంటల్లో సాగు పద్ధతులు వివరించారు. కె.రామం జులురెడ్డి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న టువంటి పథకాలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సోమశేఖర్‌బాబు, డాక్టర్ కె.మాధురి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ వై.పీరు సాహెబ్, పాలిటెక్నిక్ అధ్యా పకులు డాక్టర్ రామాంజనేయులురెడ్డి, శాంతకుమారి, కెవికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రైలు పట్టాలపై పడి మహిళకు గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రైలు పట్టాలపై పడి ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన బుధ వారం కురబలకోట మండలంలో జరిగింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. కురబలకోట ఎస్‌సి కాలనీకి చెందిన దొడ్డప్ప భార్య గంగులమ్మ సొంతపనిపై చిత్తూరు జిల్లా, కల్లూరుకు వెళ్ళింది. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయల్దేరేం దుకు కల్లూరులో గుంతకల్లుకు వెళ్లే ప్యాసింజర్ రైలు ఎక్కింది. కురబలకోట రైల్వే స్టేషన్ లో దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి రైలు పట్టాలపై పడి తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే బాధితురాలిని 108లో మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. ఘటనపై కదిరి రైల్వే పోలీసులు విచారిస్తున్నారు.